


నేటి దినపత్రిక




# శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం | 18 ఆగస్టు 2024 | పేజీలు 8

## ఘనంగా స్వర్ణభారత్ ట్రస్టు

లోపల పేజీలో

# 23 వసంతాల ప్రస్థానం

ముఖ్యఅతిథులుగా హాజరైన భారత ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ దంపతులు, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దంపతులు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు




## అధికారుల్లారా.. నేతల్లారా.. నన్ను గమనించారా !

85 ఏళ్ల వాల్ క్లాక్ ఆవేదన



వివరాలు 3 లో



### మహిళా డాక్టర్‌పై జరిగిన హత్యాచారానికి వ్యతిరేకంగా

# కావలి ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసన





**కావలి, మేజర్‌న్యూస్ :** కలకత్తా ఏసీ కార్ మెడికల్ కాలేజీ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యరాలు డాక్టర్ మౌనిత దేవనాద్ పై జరిగిన హత్యాచారాన్ని ఖండిస్తూ, శనివారం ఉదయం స్థానిక కావలి ఏరియా వైద్యశాలలోని బ్రిడ్జి సెంటర్ కూడలిలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఐఎంఏ కావలి శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలు మహిళా సంఘాలు స్వచ్ఛంద సేవ సంస్థల మద్దతు, నిరసన శిబిరాన్ని నిర్వహించారు. ఈ నిరసన శిబిరంలో కావలి ఐఎంఏ శాఖ అధ్యక్షులు డాక్టర్ సుబ్బారావు, సెక్రెటరీ డాక్టర్ గోపికృష్ణ, కోశాధికారి డాక్టర్ శివప్రసాద్, ఐఎంఏ ముఖ్య సలహాదారుడు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రోహిత్, ఐఎంఏ ఉమెన్స్ వింగ్ లీడర్స్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఉష, డాక్టర్ రష్మీ, డాక్టర్ మాలినీదేవి, పట్టణంలోనే ఉన్న వైద్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్లు మాట్లాడుతూ.. ఒక మహిళ వైద్యరాలపై అత్యంత పాశవికమైన, నీచ కరమైన రీతిలో జరిగిన ఈ హత్యానేరంలో పాల్గొన్న క్రూరమృగాలను ప్రభుత్వం వెంటనే కోర్టు ముందు ప్రవేశపెట్టి కఠినమైన శిక్షలు విధించాలని వైద్య కళాశాల ఆసుపత్రిలో, కార్పొరేట్ ఆసుపత్రిలో భద్రత ప్రమాణాలను పెంచి ఆడపిల్లల మాన ప్రాణాలు కాపాడాలని తెలిపారు.

**కావలి ఎమ్మెల్యే కావ్య మద్దతు :**

కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిరసన శిబిరానికి హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దోషులు త్వరలోనే కఠిన శిక్షలు విధిస్తారని, రానున్న కాలంలో చట్టసభల్లో డాక్టర్లకు రక్షణ చట్టాన్ని మెరుగుపరిచడానికి కృషి చేస్తానని, వైద్యులందరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని, వారికి రానున్న కాలంలో తన అండదండలు ఎల్లవేళలా అందిస్తూ కాపాడతానని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో ప్రతి ఒక్కరికి ఆడబిడ్డలకు రక్షణ ఉంటుందని తెలిపారు. నేషనల్ ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా శనివారం అన్ని వైద్యశాలలో 24 గంటల పాటు ఓపీలు నిలిపివేశారు. అనంతరం శనివారం సాయంకాలం 6 నుండి 7 వరకు కావలి క్రిస్టియన్‌పేటలోని లైఫ్ కేర్ హాస్పిటల్ నుండి గవర్నమెంట్ ఏరియా వైద్యశాల వైద్యులందరు మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు.

## మోమిత పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని.. జనసేన ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బ్యాడ్ టచ్.. ఒక చెడు స్పర్శ నుంచి కాపాడుకోవడానికి ఆడబిడ్డకు తల్లిదండ్రులు ఏవిధంగా నేర్పిస్తారో, అదే బ్యాడ్ టచ్ చెడు ప్రవర్తన మంచిది కాదని మగ పిల్లల తల్లిదండ్రులు కూడా ఉందని తెలపాలి.. కోల్‌కత్తా నగరంలో వైద్య విద్యార్థిని మోమితా దేబ్‌నాథ్ దారుణ హత్యను ఖండిస్తూ.. జనసేన పార్టీ తరపున నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది ప్రాణాలను కాపాడాల్సిన ఒక వైద్యురాలు కేవలం తను మహిళ అనే వివక్షతో ఈరోజు పశువుల కామవాంఛకు బలైందని, మగువ లేనిదే మనిషి లేడు.. మనుగడ లేదు.. మనుగడ మరచి భావితరాలకు ప్రాణదానం చేయాల్సిన ఒక వైద్యురాలని అత్యంత కిరాతకంగా మానవ మృగాలు చేసిన దారుణకాండలను తీవ్రంగా ఖండిస్తూ.. వారికి తీవ్రమైన శిక్షలు కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయం పదే పదే జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతుంటే.. కొంత మంది నాయకులు దాన్ని హేళన చేశారని, ఆడబిడ్డపై అనుమతి లేకుండా చేయాలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చే చట్టాలను అమలు చేయాలని మరొక్కసారి జనసేన తరపున తెలియజేస్తూ.. మోమిత పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, మోమిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆకతాయిల ఆగడాలను మొదలులోనే తుంచి వేయాలని, ఎవరైనా ఆడపిల్లలతో అసహ్యంగా ప్రవర్తిస్తే, వాటికి రాజకీయ సిఫారసులు ఇచ్చిన వారిని కూడా తీవ్రంగా



శిక్షించాలని కోరారు. ఒక ఆడపిల్ల అర్ధరాత్రి 12 గంటలకు స్వేచ్ఛగా ఎప్పుడు తిరగ గలుగుతుందో అప్పుడే దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపిన మహాత్ముడు సహత్యాగధనులు సాధించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మరో ఆరు రోజుల్లో జరగనున్న నేపథ్యంలో మోమిత మానభంగం దారుణం జరగడం జాతి సిగ్గుపడాల్సిన విషయమని, మనుషులతో కలసి తిరుగుతున్న పందులు, కుక్కలు వంటి విచక్షణ లేని పశువులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కృష్ణ పెన్నా జిల్లాల కోఆర్డినేటర్లు కోలా విజయలక్ష్మి, నాగరత్నం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి తదితర వీర మహిళలు జనసేన నాయకులు పాల్గొన్నారు.

### వైద్య విద్యార్థిని అత్యాచార హత్య ఘటనపై

# నిరసన ర్యాలీ




**బోగోలు, మేజర్‌న్యూస్ :** కలకత్తాలో నైట్ డ్యూటీలో విధి నిర్వహణలో ఉన్న వైద్య విద్యార్థిని అత్యాచార హత్య ఘటనపై బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శనివారం ప్లకార్డులతో గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వివాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. కలకత్తాలో వైద్య విద్యార్థిని అత్యాచార హత్య ఘటనను తాము ఖండిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జిహారిక అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మృతి చెందిన వైద్య విద్యార్థికి న్యాయం జరగాలని, ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని సంతాపాన్ని తెలియజేశారు.

## రేపు శ్రావణ పౌర్ణమి గరుడ సేవ ఉత్సవం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 19న సోమవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీవారి గరుడ సేవ రాత్రి 8 గంటలకు కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు ఈ ఉత్సవానికి ఉభయకర్తలుగా హైదరాబాద్, కొండాపూర్ మస్జిద్ బందా రోడ్ వాస్తవ్యులు మచ్చా రాముడు, సతీమణి మచ్చా కోటేశ్వరమ్మ వ్యవహరించను న్నారు. కావున భక్తులందరూ కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగు శ్రీవారి గరుడసేవ మహోత్సవాన్ని తిలకించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ ఈవో రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

**CHANGE OF NAME**

I, ANGEERU RADHA KRISHNAIAH S/o LINGAIAH (Old Name) resident of Padamara palem, Mypadu, Indukurpeta, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **ANGEERU RADHAKRISHNA S/o ANGEERU LINGAIAH** (New Name)

**CHANGE OF NAME**

I, DIMPLE JAIN W/o VIKRAM KUMAR(Old Name) resident of D.No.14/82 Porwal Plaza, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **DIMPLE KUMARI W/o VIKRAM KUMAR** (New Name)

## నేడు ఇంటింటా భగవద్గీత.. మహా ర్యాలీ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** గీతా వైభవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా భగవద్గీత నెల్లూరు అంతా భగవద్గీత పేరుతో మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీర్ గురూజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం 9 గంటలకు నవాబుపేటలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం దగ్గర ఉన్న గీతా మందిరం నుండి నెల్లూరు నగరం పురం అందిన వరకు ఈ ర్యాలీ చేపట్టనున్నామని, ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటల వరకు సభా కార్యక్రమ నిర్వహణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సభా కార్యక్రమంలో పలువురు నాయకులు, ఆధ్యాత్మికవేత్తలు, సమాజ సేవకులు పాల్గొని ప్రసంగిస్తారని, కావున భక్తులు, భగవద్గీత శ్లోకాల అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వావిళ్ళలో ఉచిత వైద్య శిబిరం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వావిళ్ళ గిరిజన కాలనీలో రామతీర్థం పిహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రామతీర్థం పీహెచ్‌సీ వైద్యులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గిరిజన కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న పాఠశాలలో కూడా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగించామన్నారు. ఈ శిబిరం ద్వారా ఉచితంగా పలు వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వావిళ్ళలో నేత్రదానం




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వావిళ్ళ గ్రామానికి చెందిన తుళ్లూరు నారాయణమ్మ (75) నేత్రాలను వారి కుటుంబ సభ్యులు శనివారం దానం చేశారు. విడవలూరు మండల మాజీ ఎంపీపీ తూళ్లూరు గోపాలయ్య పిన్నమ్మ నారాయణమ్మ శనివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె చివరి కోరిక మేరకు ఆమె నేత్రాలను మన సేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం చేసినట్లు తెలిపారు. ఈ నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు, నాగేశ్వరరావులు సేకరించారు.

## డంపింగ్ వ్యర్థాలతో పర్యాటక ప్రాంతాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు ప్రాంతాలు డంపింగ్ వ్యర్థాలతో నిండి పర్యాటక శోభను వెక్కిరిస్తున్నాయి. గత వరదలకు జలాశయం ముంగిట ఆఫ్రాన్ ప్రాంతం దెబ్బతినడం జరిగింది. పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో వ్యర్థాలను సదరు కాంట్రాక్టర్ అందమైన ప్రాజెక్టు పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ డంపింగ్ చేశారు. పర్యాటకులు జలాశయాన్ని సందర్శించాక సేద తీరేందుకు ఏర్పాటు చేసిన రిసార్ట్‌లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతాలు భారీ కాంక్రీట్ వ్యర్థాలతో నిండి పర్యాటకులకు అసంతృప్తిని కలిగిస్తున్నాయి. వ్యర్థాలను ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కాకుండా కొండ ప్రాంతాల్లో ఉన్న డంపింగ్ యార్డ్‌లకు తరలించాల్సి ఉండగా, అలా జరగలేదు. డంపింగ్ సమయంలో ప్రాజెక్టు అధికారులు సైతం చోద్యం చూశారే తప్ప, వారికి ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు. ప్రస్తుత ఈ పరిస్థితులు సందర్శకులకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నాయి. పచ్చికతో ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగి ఉండాల్సిన ప్రాజెక్టు ప్రాంతాలు ఇలా కళా విహీనంలా.. మారటంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. వాటిని తొలగించి పర్యాటక శోభను నిర్మించాలని సందర్శకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## అధికారుల్లారా.. నేతల్లారా..

# నన్ను గమనించారా!



85 ఏళ్ల వాల్ క్లాక్ ఆవేదన

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కాలం.. చాలా విలువైంది అంటారు. ఒకప్పుడు పాత రోజుల్లో సూర్యుడి గమనాన్ని చూసి కాలాన్ని చెప్పేవారు. మారిన టెక్నాలజీ అనుభవంతో వాచీలు, గడియారాలు రావటంతో సమయం ఎంత అయింది, సమయం ఎంత అవుతుంది.. అని చెప్తుంటారు. ఒకప్పుడు అందరికీ వాచీలు, గోడ గడియారాలు ఉండేవి కాదు. అందుకోసం నగరాలలో కొంత మంది ప్రముఖులు ఫ్యాక్టరీలలో సమయం విలువ తెలిసేందుకు అలారం, గోడ గడియారాలు ఏర్పరచేవారు. అలాంటిదే నెల్లూరు నడిబొడ్డున ఉన్న వీఆర్‌సీ ప్రాంతంలోని వాల్ క్లాక్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. 1939వ సంవత్సరంలో ఆనాటి ఆర్యవైశ్య ప్రముఖులు రాచపూటి రామలింగం శ్రేష్ఠి ఆ గోడ గడియారాన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరు నగరమంతా.. ఆ గోడ గడియారం కనిపిస్తూ ఉండేది. నగరవాసులకు కాలం కూడా తెలుస్తూ ఉండేది. కానీ.. నేడు ఆ గోడ గడియారానికి రంగులైతే పూశారు కానీ, ఆగిపోయిన ముల్లును సరి చేయడం మరిచారు. ఎంతో మంది అధికారులు, నాయకులు ప్రతినిత్యం ఆ దారిన తిరుగుతూ ఉన్నప్పటికీ, ఒక్క రు కూడా దానివైపు కన్నెత్తి చూసి ఆగిపోయిన కాలాన్ని తిరిగి సరిచేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేనాథుడే కరువయ్యారని కాలగమనం, తిరోగమన సమయాన్ని చూపిస్తుంది. ఆగిపోయిన ఆ కాలచక్రాన్ని చూసి ఆనాటి పెద్దలు.. దాని విశిష్టత తెలిసి నవారు ఎంతో బాధని వ్యక్తపరుస్తూ, ఆనాటి ఆ గోడ గడియారానికి ఉన్న ప్రాశస్త్యం, గొప్పదనం గురించి మాట్లాడుకుంటూ.. నేడు దీనివైపు కన్నెత్తి చూసే నాథుడే లేడా.. అని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. 85 ఏళ్ల చరిత్ర కలిగిన వాల్ క్లాక్‌ను ఇకనైనా దానివైపు అధికారులు కానీ, నేతలు కానీ ఆ కాలగమనాన్ని సరిచేసి ఉపయోగపడేలా చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఆత్మకూరులో నిరుపయోగంగా భవనాలు

## రూ.లక్షల నిధులు వ్యయం - అంతులేని నిర్లక్ష్యానికి సాక్ష్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ప్రభుత్వం లక్షలాది రూపాయల వ్యయంతో అనేక భవనాలు నిర్మించగా వినియోగం లేకపోవడం, నిధుల కొరతతో కొన్ని భవనాల పనులు నిలిచిపోవడం అత్యధికంగా ఉంటూ అంతులేని నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని ఇరిగేషన్, మున్సిపల్, సోమశిల ప్రాజెక్టు కార్యాలయాల సముదాయ ఆవరణలో ఓ మూలన చెట్లమద్య నిర్మిణం నలిచిపోయిన భవనం దర్శనమిస్తోంది, ఆభవనం పరిస్థితి గురించి ఆరా తీయగా దాదాపు 12 సంవత్సరాల క్రితం మెప్మా కార్యాలయ భవనమని తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ అయ్యాక మహిళలకు సంబంధించి మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యాలయానికి భవన నిర్మాణం కోసం అప్పట్లో ప్రభుత్వం 25 లక్షల రూపాయలు మంజూరు చేయగా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పునాదులు, శ్లాబ్‌లెవల్ వరకు గోడలు నిర్మించి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. అప్పట్లో అంచనాలు తక్కువ వేశారన్న కారణంగా కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారని, అప్పటినుండి ఈభవనం నిర్మాణంకు నోచుకొనక గోడలకే పరిమితమై కంపచెట్ల మధ్య కన్పిస్తోంది. ఈ భవనం పనులు పూర్తి చేయాలన్న ఆలోచనే లేకపోయింది. మెప్మా కార్యాలయాలను మహిళల సౌలభ్యం కోసం ఆత్మకూరు పట్టణంలోని పంటవీధి ప్రాంతంలో 13లక్షల రూపాయలతో ఒక భవనం, ఇరిగేషన్ కార్యాలయం వద్ద 25 లక్షల రూపాయలతో మరో భవనం నిర్మించేలా ప్రభుత్వం మంజూరు చేసింది. పంటవీధిలోని భవనాన్ని పూర్తిచేశారు. అయితే ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో అధునాతనంగా మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడంతో అందులోనే ఒక భవనాన్ని మెపా&మ కార్యాలయానికి కేటాయించగా అక్కడ కొనసాగుతోంది. పంటవీధిలోని మెప్మా భవనాన్ని వార్డు సచివాలయానికి కేటాయించగా కొనసాగుతోంది. అయితే పనులు నిలిచిపోయిన భవనం మాత్రం చుట్టూరా కంపచెట్లతో ఉండగా దాన్ని ఎవరైనా చూడడం కానీ, పరిశీలించడం కానీ, తదుపరి చర్యలు తీసుకునే యోచన చేయడం కానీ జరగలేదు. ఈలెవల్ పనులకు వెచ్చించిన నిధులు వృధా అయినట్లేనని సర్వత్రా భావిస్తున్నారు, ఆత్మకూరు మండలంలో అనాదిగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన అనేక భవనాలను వినియోగించకుండా వదిలేయడం, కొన్ని భవనాలు పనులు ప్రారంభించి నిధులకొరత అంటూ అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, ఈవిషయాన్ని పదేపదే పత్రికలు ఘోషించినా పట్టించుకునే నాధుడు లేకపోవడం పరిపాటిగా మారింది. ఆత్మకూరు పట్టణంలో తహశిల్దారు కార్యాలయ భవనాలు దశాబ్దకాలంగా పనులు పూర్తికాకుండా దర్శనమిస్తున్నాయి. ఫారెస్ట్ శాఖ గతంలో సాధారణ, సోషల్‌ఫారెస్ట్, తెలుగు గంగ విభాగాలుగా ఉండగా మూడు కార్యాలయాలు, ముగ్గురు రేజర్లకు, సిబ్బందికి క్వార్టర్స్, నెల్లూరుపాళెం చెక్ పోస్ట్ వద్ద క్వార్టర్లు నిర్మించగా కొంత కాలానికి తెలుగుగంగ విభాగాన్ని తరలించగా అప్పటినుండి సాధారణ అటవీవిభాగ కార్యాలయ భవనం మాత్రమే వినియోగంలో ఉండగా మిగతావన్నీ నిరుపయోగంగా శిధిలమవుతున్నాయి. కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఈ గ్రామాన్ని వరదలదృష్ట్యా ఎగువ ప్రాంతానికి తరలించాలంటూ లక్షలాది రూపాయలు వెచ్చించి పట్టాపొలాన్ని కొనుగోలు చేసి గ్రామస్థులకు పట్టాలిచ్చారు. వారు అక్కడకు నివాసాలు వెళ్ళకుండానే ముందస్థుగా ఒక వంతెన, ఒక కమ్యునిటిహాల్, ఒక పాఠశాల భవనాలను దాదాపు 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించగా అవి నిరుపయోగంగా శిధిలమవుతున్నాయి. పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండానే ఒక భవనం నిర్మించగా వినియోగించకుండానే శిధిలమై గత ఏడాది తొలగించారు. మహిమలూరులో ఒక డ్వాక్రా భవనం నిధుల కొరతతో రెండు దశాబ్దాలుగా పనులు పూర్తికాకుండా నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ప్రభుత్వం కొంతమేరకు నిధులు మంజూరు చేయడం, అర్ధాంతరంగా పనులు నిలిచిపోతుండడం, పూర్తిగా నిధులిచ్చిన భవనాలు పూర్తయినా వినియోగంలో లేకపోవడం జరుగుతుండగా రికార్డులను బట్టి కానీ, నేరుగా కానీ ఈ పరిస్థితి ఎందుకుంది, ఏం చేయాలి, వినియోగంలోకి తెచ్చేదెలా అని యోచించే పరిస్థితే కానరావడం లేదు. అవసరమైనచోట భవనాలు కావాలన్నా మంజూరు కాకున్నా సాతానుపల్లి, పాతజంగాలపల్లి లాంటి చోట్ల అనవసరంగా లక్షల రూపాయల నిధులు వ్యయం చేయడాన్ని మరి అధికారులు ఎలా భావిస్తుంటారో అని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఆత్మకూరు మండలంలో ఈపరిస్థితిని బట్టి దాదాపు ఒక కోటిరూపాయల ప్రభుత్వ నిధులు వృధా అయినట్లేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఏదేని స్పందన లభిస్తుందేమో చూడాల్సి ఉంది.

**CHANGE OF NAME**

I, VIKRAM JAIN S/o FUTARMAL JAIN (Old Name) resident of D.no. 14/82, Porwal Plaza, Mandapala Street, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **VIKRAM KUMAR S/o FUTARMAL JAIN**(New Name)

**CHANGE OF NAME**

I, GUDAM SETTI VENKATA NAGA RAVI SANKAR S/o GUDAM SETTI RAMA RAO (Old Name) Bearing Passport No.M6120660 resident of D.No. 27-1-1572, Balaji Nagar, Near Swamy Doss School, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **GUDAM SETTY VENKATA NAGA RAVI SANKAR S/o GUDAM SETTY RAMA RAO** (New Name)

## గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులకు

# మంత్రి నారాయణ వీడ్కోలు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పర్యటనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ దంతపలు విచ్చేశారు. కార్యక్రమాలను ముగించుకొని తిరిగి వెళుతున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో ఘన వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మంత్రితోపాటు కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కార్తీక్, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, ఆర్డిఓ మలోల తదితరులు ఉన్నారు.

# గంగమ్మ తిరునాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెన్నారాయునిపాలెంలో జరిగిన గంగమ్మ తిరునాళ్ల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేల్లపల్లి సుధీర్, తెలుగు యువత నాయకులు అన్నంగి ఆదిశేషయ్య, స్థానిక నాయకులు వెంకారెడ్డి, కుర్రు కొండయ్య, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్‌పై హత్యాచార ఘటనకు..

# నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కలకత్తాలోని ఆర్‌జీ కార్ వైద్యశాలలో ట్రైనీ జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా.. మండల కేంద్రమైన ఏఎస్ పేటలో శనివారం కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక దర్గా సెంటర్ నుండి కొవ్వొత్తుల వెలిగించి ర్యాలీగా నగరకన మెయిన్ బజార్ మీదుగా బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఖాజా మియా మాట్లాడుతూ.. డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం హింసను అంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని బాషా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా, టీడీపీ నాయకులు యస్.దాని మాబులు, వెంకటరామిరెడ్డి, జంషీద్, షఫీ, డాక్టర్ పద్మావతి, మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, దేవా, ఆర్‌ఎంపీ డాక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్‌లో జనసేన సామాజిక కార్యక్రమాలు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రహ్మదేవం జడ్పీ హైస్కూల్ నందు జనసేన పార్టీ శనివారం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించింది. దీనిలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణం, అటవీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ భాగంగా కాలుష్యాన్ని నిర్మూలన చేసే ప్రక్రియలో ఈ హై స్కూల్ నందు మొక్కలు పెంపకాన్ని పార్టీ నిర్వహించింది. సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు సురేష్‌బాబు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో ఉన్న పవర్ ప్లాంట్‌లు, ఆయిల్ కంపెనీలు చర్చించి కాలుష్యాన్ని నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. పొల్యూషన్ పెరిగిపోయి ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతూ చర్మవ్యాధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకి గురైనటువంటి పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పరీక్షించడం కోసం ముత్తుకూరు మండలంలో జడ్పీ హైస్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము. ఆదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. విద్యార్థులలో



పర్యావరణ పరిరక్షణకు సంబంధించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ కుటుంబంలో ఐదు మొక్కలను పెంచాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నామని బొబ్బేపల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీ హరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీమ్, అశోక్, సుమన్, వెంకటేష్, మస్తాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ఉంటా : పోలిశెట్టి అంజి



**సంగం, మేజర్‌న్యూస్ :** మండల ప్రజలకు సోమవారం జరుపుకునే రాఖీ పౌర్ణమి పండుగకు మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు మధ్య ఈ యొక్క అన్యోన్యమైన బంధానికి ప్రత్యేక ఈ రాఖీ పండగ అని తెలిపారు. చేనేత నాయకులు అంజి మాట్లాడుతూ.. ఈ యొక్క రాఖీ పండుగ సంఘం మండల ప్రజలకు ఒకరికి ఒకరు రక్షణగా ఉంటూ ఎంతో ఆప్యాయత కలిగినటువంటి అన్నాచెల్లెళ్ల బంధం కలకాలం ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా అన్నా చెల్లి మధ్య ఉండే ఈ బంధం ఒకరికి ప్రాణంగా ఉండలని తెలియజేసే ఈ రాఖీ పండుగను అందరూ జరుపుకోవాలని చేనేత నాయకులు అంజి పిలుపునిచ్చారు.

**చేనేతలకు అండగా ఉంటా.. :** మండలంలోని చేనేత కార్మికులకు ఎటువంటి కష్టనష్టాలు ఎదురైనా ఇటువంటి సమస్యలు వచ్చిన ఆ సమస్యలపై పోరాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. చేనేత కార్మికులకు ఇటువంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకుని వచ్చిన ఎడల నేను పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్య పరిష్కారమయ్యే దిశగా పనిచేస్తానని అవసరమైతే రాష్ట్రస్థాయి నాయకుల దృష్టికి తీసుకుని వెళ్లి చేనేత కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.

# దేశంలో మహిళలకు రక్షణ కరువైంది : విద్యార్థి సంఘాలు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** నెల్లూరులో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్యకు నిరసనగా వీఆర్సీ సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు వెయ్యి మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ.. దేశంలో రోజ్ కన్నా పై 70 అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని, ముఖ్యంగా మహిళలపై ఎన్ని అత్యాచారాలు జరిగిన ప్రభుత్వాలు పరిష్కారం మార్గం చూపడం లేదు, కలకత్తాలో ఒక జూనియర్ డాక్టర్ విధులు ముగించుకొని రెస్ట్ తీసుకున్న సందర్భంలో కొంతమంది అగంతకులు అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గం, వెంటనే నిందితులను ఎన్కౌంటర్ చేయాలి. కలకత్తా డాక్టర్ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా నిందితులకు ఉరి శిక్ష పడేటట్లు చూడాలని డిమాండ్




చేస్తున్నామన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేయాలని, దేశంలో మహిళలు నడిరోడ్డుపై ఒంటరిగా తిరిగినప్పుడే ఈ దేశానికి నిజమైన స్వతంత్రం వచ్చినట్టు కనుక దేశంలో మహిళా చట్టాలను పగడబందికి అమలు చేయాలని, అత్యాచార నిందితులకు ఉరిశిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థిభాగం నాయకులు ఎస్కే తోఫీ, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్కే షారుఖ్, ఏఎస్ఎఫ్ఐ నాయకులు శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు, పీడీఎస్‌యు నగర అధ్యక్షులు ఎల్.ఆశీర్, నవీన్, ఖాదర్ మస్తాన్ వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన మృగాలను కఠినంగా శిక్షించాలి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వరిగొండ పిహెచ్సి కోడూరు పిహెచ్సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది పారా మెడికల్ స్టాఫ్ బెంగాల్ రాష్ట్రంలోని పీజీ వైద్య విద్యార్థి పై జరిగిన అత్యాచారానికై నిరసన వ్యక్తం చేస్తు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలో పాల్గొని అత్యాచారం చేసినవారిని వెంటనే శిక్షించాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డాక్టర్ సింధు మేఘన, ఫార్మాసిస్ట్ ఇస్మాయిల్, హెచ్ఈఓ కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ కృష్ణయ్య, ఏఎన్ఎం హైమవతి, ఖాజాబీ, రమ, ఎంఎల్‌హెచ్‌పీఎస్ శిరీష, ఉమ, హెల్త్ అసిస్టెంట్లు అల్తాఫ్, సదానీ, ఆశలు తదితర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యురాలిపై హత్యాచారం అమానుషం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్ను హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి అనీషా డిమాండ్ చేశారు. శనివారం సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాల నుంచి మెయిన్ బజార్, యూనియన్ రోడ్డుల మీదుగా నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు శివరాం, క్షయవ్యాధి ఆరోగ్య పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ నవాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## వాతావరణంలో మార్పులు పంటలు పైన ప్రభావం



**సంగం, మేజర్‌న్యూస్ :** వాతావరణంలో వచ్చు మార్పులు పంటలపై ప్రభావం చూపుతాయని జిల్లా వనరుల కేంద్ర ఏడిఏ మారుతీ దేవి తెలిపారు. మండలంలోని సంఘం, తరుణవాయ, వంగల్లు గ్రామాలోని రైతులకు సాగుల వైవిధ్యం పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అతివృష్టి అనావృష్టి పరిస్థితుల వల్ల పంటలకు తెగుళ్లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉందన్నారు. విచక్షణ రహిత రసాయన మందులు వాడటం వల్ల వాతావరణం ఏర్పడతాయని తెలిపారు. అంతర పంట సాగు, సేంద్రియ సమతుల ఎరువుల వాడకం, సమగ్ర సస్రక్షణ రైతులు చర్యలను పాటించాలన్నారు. సుస్థిర ఆదాయం పొందే వరకు మిశ్రమ వ్యవసాయం, ఉద్యాన పంటల సాగు, పశుగ్రాసాలు పెరటి కూరగాయల సాగు, కోళ్ల పెంపకం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏఓ శైలజ, వ్యవసాయ అధికారి, శ్రీహరి, శిరీష, ప్రనుష, కళ్యాణి, గీత, విజయ, రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు

- విద్యా కమిటీ చైర్ పర్సన్‌గా మలికి భాగ్యలక్ష్మీ
- వైస్ చైర్ పర్సన్‌గా గొల్లపల్లి విజయమ్మ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు తూర్పు బోయమడుగుల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల శనివారం ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మలికి భాగ్యలక్ష్మీ వైస్ చైర్మన్ గొల్లపల్లి విజయమ్మలను కమిటీ మెంబర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చేతులెత్తి ప్రతిజ్ఞ చేశారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిముల్లా, గ్రామస్తులు మాగంటి శ్రీనివాసులు, మాగంటి మాలకొండయ్య,మాగంటి శాంతమ్మ,నాదేండ్ల నారయ్య, చల్లకొల్లు కొండయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో చర్చించి మరోసారి భూములు వేలంపాట

- తాత్కాలికంగా భూముల వేలం పాట నిలిపివేత
- ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ రావ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో చర్చించి మరోసారి ఆలయ భూముల వేలంపాట జరిగే విధంగా వస్తామని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ రావ్ అన్నారు. శనివారం మండలంలోని బ్రహ్మదేవం కైలాస నాథ స్వామి ఆలయ భూములకు సంబంధించి భూముల కౌలు బహిరంగ వేలం పాట ప్రక్రియ జరిగింది. అయితే ఈ భూములు వేలంపాట తాత్కాలికంగా నిలిపివేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తో పాటు మరికొంతమంది సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. మొదట రెండు సర్వే నెంబర్లకు చెందిన భూములకు వేలంపాట నిర్వహించగా గందరగోళం మధ్య సాగింది. ఈసారి చిన్న రైతులకు అవకాశం కల్పించాలని అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఆలయ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో పెద్దపెద్ద రైతులు భూములు తీసుకొని చిన్న రైతులకు అన్యాయం చేశారని టిడిపి ప్రభుత్వంలో అలా జరిగే అవకాశం ఉండకూడదని ఆయన అధికారులకు తెలియజేశారు. ఈ సంవత్సరం చిన్న రైతులకు అవకాశం కల్పించాలని కొత్తపల్లి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రైతుల మధ్య సమన్వయం లేక అధికారులు ఈ వేలంపాటను నిలిపివేశారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆలయ భూములకు గత సంవత్సరం కంటే అధికంగా రాబడి రావాలని ఆ విధంగా కౌలు రైతులు భూములు వేలంపాట పాడాలని అధికారులు చెప్పడంతో నష్టానికి మేము భూములు వేలం పాట పాడలేమని రైతులు చెప్పడంతో ప్రభుత్వానికి ఆదాయం రానప్పుడు తాము ఏమి చేయలేమని అధికారులు చెప్పేశారు. మరోసారి భూములు వేలంపాట నిర్వహిస్తామని అధికారులు చెప్పడంతో రైతులు ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో అధికారి పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు, సతీష్ నాయుడు, నాటారి నాగేంద్ర, దాసరి శ్రీనివాసులు, దాసరి శివప్రసాద్, దీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ట్రైసైకిళ్లు, కృత్రిమ పరికరాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా బ్యాటరీ ట్రైసైకిళ్లు, కృత్రిమ పరికరాలు అందజేయడం జరుగుతుందని వ్యక్తిగత కార్యదర్శి విశ్వం పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో కలిసి అర్హుల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అలాగే జిల్లాలోని ఏడు నియోజకవర్గాలో దివ్యాంగుల్లో అర్హుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ఆత్మకూరు, కోవూరు నియోజకవర్గాల్లో పూర్తయిందని, ఉదయగిరి నియోజకవర్గంలో ప్రారంభమైందన్నారు. 3నెలల పాటు అర్హుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం వారికి బ్యాటరీ ట్రైసైకిళ్లు, జైపూర్ కృత్రిమ పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు నారాయణ. శివ తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎంపీడీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆత్మకూరు ఎంపీడీఓ పి.ఐజాక్‌ప్రవీణ్ లబ్ధిదారులను కోరారు. ఆయన స్థానిక మండల హౌసింగ్ ఏఇ బి.శరత్‌చంద్రతో కలిసి మండలంలోని బోయలచిరువెళ్ళలో గృహనిర్మాణాలను పరిశీలించారు. ఆగ్రామ లేఅవుట్‌లో 58మంది లబ్ధిదారులున్నారు. వివిద దశల్లో ఉన్న గృహాల నిర్మాణాలను ఐజాక్‌ప్రవీణ్ పరిశీలించారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని ఆయన సూచించారు. హౌసింగ్ అధికారులు వారికి మెటీరియల్, బిల్లులు తదితరాల్లో ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం లేకుండా చూడాలని, వారిని ప్రోత్సహించి నిర్మాణపనులను త్వరగా జరిగేలా చూడాలని ఎండివో కోరారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బి.చిరువెళ్ళలో గృహనిర్మాణాలను పరిశీలిస్తున్న ఎండివో, ఏఈలు

# 23 టీఎంసీలకు చేరిన నీటినిల్వ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయంలో నీటి నిల్వ 23 టీఎంసీలకు చేరింది. గత కొన్ని రోజులుగా సగటున రోజుకు పదివేల క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు స్థిరంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు రోజుల్లో జలాశయంలో మూడు టీఎంసీలు వరద నీరు వచ్చి చేరినట్లు అయింది. శనివారం సాయంత్రం జలాశయానికి 9800 క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. ఈ వరద మరికొన్ని రోజులపాటు స్థిరంగా కొనసాగనుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ నెలాఖరి కల్లా జలాశయంలో 35 టీఎంసీలకు పైగా నీటి నిల్వ చేరుకోనుంది. జలాశయానికి కొనసాగుతున్న వరదపై ప్రాజెక్టు అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై స్పందించిన ప్రతి ఉద్యోగికి ధన్యవాదాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కోల్‌కత్తాలోని ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై నిరసన తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జేఏసీ ప్రెసిడెంట్ డాక్టర్ కర్ణాటక రోహిత్ పిలుపు నిచ్చారు. అనంతరం ఈ పిలుపుకు స్పందించిన రాష్ట్రంలోనే ప్రతి ఒక్క వైద్య విధాన పరిషత్ వైద్యశాలలో ప్రస్తుతం డిస్ట్రిక్ట్ వైద్యశాల ఏరియా వైద్యశాల మరియు కమిటీ హెల్త్ సెంటర్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న డాక్టర్స్, వర్సెస్ పారామెడికల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ చరిత్రలో ఎన్నడూ కానీ విని ఎరుగని రీతిలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 13 వేల మంది సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. పైశాచికంగా హత్యాచారం చేసి హత్య చేసిన మృగాలను కఠినంగా శిక్షించాలని అలాగే మహిళా ఉద్యోగులక హత్యాచారం చేసి హత్య చేసిన మృగాలను కఠినంగా శిక్షించాలని అలాగే మహిళా ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టబద్రత కల్పించాలని ర్యాలీ నిర్వహించారు. అత్యాచార చేసి క్రూరంగా హత్య చేసిన ఈ మృగాలను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మరల ఇటువంటి హత్య అత్యాచారాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాట్లు తీసుకొని ప్రతి మహిళకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని తెలిపారు. తమ పిలుపుని అందుకొని ర్యాలీని నిర్వహించిన ప్రతి ఒక్క ఉద్యోగికి పేరు, పేరునా మనస్ఫూర్తిగా చేసి ప్రెసిడెంట్ డాక్టర్ కర్నాటి రోహిత్ ధన్యవాదాలు తెలిపారు.

# పొగాకు రహిత సమాజం కోసం పాటుపడదాం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పొగాకు వాడటం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, పొగాకు రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల నుంచి పట్టణంలోని ప్రధాన వీధ ల్లో అధ్యాపకులు, విద్యార్థులు ప్లేకార్డులు చేతపట్టి నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా క్యాన్సర్ తో మరణిస్తున్న వారిలో 25 శాతం మంది పొగాకును వాడే వ్యక్తులన్నారు. పొగాకు వాడకం వల్ల సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే అవకాశముందన్నారు. పొగాకు వాడకానికి దూరంగా ఉం డాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ డాక్టర్ హీన, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పాల్, బోధనా, బోధనేతర సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అనంతపురంలో గ్రామంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. సోమిరెడ్డి విజయం సాధిస్తే మొక్కుచెల్లించుకుంటామన్న టిడిపి నేతల ఆశయం నెరవేరినట్లు తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డికి స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ స్వాగతం పలికిన వారిలో తోటపల్లి గూడూరు మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, దేశం నేతలు నెల్లిపూడి సుధాకర్, కోటేశ్వరరావు, స్థానిక నేతలు కార్యకర్తలు ఉన్నారు.

ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా..

# నల్లబ్యాడ్జిలతో కదంత్రొక్కిన వైద్యులు, సిబ్బంది

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై కొందరు దుండగులు అత్యాచారం చేసి హత్యగావించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. వారు విధులను బహిష్కరించి ఈసంఘటనను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శనలో కదంత్రొక్కి సంఘటనను ఖండిస్తూ గళమెత్తారు. అత్యంత కిరాతకంగా ట్రైనీడాక్టర్‌పై అత్యాచారం చేయడం, పైశాచికంగా హత్యగావించడం అత్యంత దుర్మార్గమన్నారు. వెంటనే నిందితులను అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. నిందితులకు, సంఘటనకు వ్యతిరేకంగా వారు గళమెత్తి నినాదాలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో జిల్లాప్రభుత్వ వైద్యశాల ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి, వైద్యాధికారి డాక్టర్ కిరణ్, పలువురు వైద్యులు, స్టాఫ్‌నర్సులు మస్తాన్‌బీ, ధనకుమారి, హాస్పిటల్ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ జిల్లావైద్యశాలలో నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

# అవార్డు గ్రహీత ఆర్డీఓకు అభినందన సన్మానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఉత్తమ ఆర్డీవోగా ఎంపికై రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆత్మకూరు ఆర్డీవో కె.మధులతను శనివారం సన్మానించి అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు, ఆత్మకూరు ఎల్ఆర్‌పల్లి జెడ్పి హైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, ఆత్మకూరు శ్రీరామానాట్య మండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఆర్డీవో మధులతను తమ కార్యాలయంలో కలిసి ఉత్తమస్తాయి అవార్డు పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు ఆత్మకూరు డివిజన్‌కే ఖ్యాతిగా నిలుస్తుందని ఆయన పేర్కొంటూ ఆర్డీవోను శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. అత్యంత చిత్తశుద్ధిగా విధులు నిర్వహించే ఆర్డీవో భవిష్యత్తులో రాష్ట్రస్థాయి ఉత్తమ అధికారిణిగా అవార్డు పొందాలని, ఉద్యోగంలో త్వరిగతిన పదోన్నతులు పొందాలని వెంకటసుబ్బయ్య ఆకాంక్షించారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జి. కొండారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి కుమ్మిత కోటయ్య (47) పొలంలో వ్యవసాయం పనులు చేయడానికి వెళ్లాడు ఈ క్రమంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగు పడడంతో సృహ కోల్పోయిన కుమ్మిత కోటయ్య ను ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నాడు. గ్రామంలో విషాద చేయాలు అలుముకున్నాయి.



అంకితభావానికి ఆదర్శం..

# చిత్తశుద్ధికి నిలువెత్తు సాక్ష్యం.. ఉత్తమ ఆర్డీఓ మధులత

**విధులను తుచ తప్పక నిర్వహించే సంకల్పం ఆమె నైజం.. అంకితభావానికి ఆదర్శం ఆమె విధానం.. విధుల నిర్వహణలో చిత్తశుద్ధికి ఆమె నిలువెత్తు సాక్ష్యం.. విపత్తుల సమయంలో అత్యంత మానవత్వం చూపడం ఆమెలోని సేవాతత్వం.. రెవిన్యూ సమస్యలను పరిష్కారించాలన్నదే ఆమె లక్ష్యం. పేదప్రజలకు సమస్యల పరిష్కారంలో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆమె ఆశయం.. ఆమె ఆత్మకూరు ఆర్డీవో కురుబ మధులత.**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గురువారం భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె సేవలను గుర్తించిన అధికారయంత్రాంగం జిల్లాస్థాయి ఉత్తమ ఆర్డీవోగా ఎంపికచేసి ప్రశాంశాపత్రం, అవార్డు అందజేశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా ఆమెకు ఉత్తమఅధికారిణి అవార్డును బహూకరించారు. ఆమెకు అవార్డు లభించడంపట్ల ఆత్మకూరు డివిజన్ ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ ఆమె విధుల నిర్వహణ, పరిపాలనాదక్షత, ప్రజలకందిస్తున్న మెరుగైన సేవలకు తగిన గుర్తింపు లభించిందని చెబుతున్నారు. పిన్నవయసులోనే ఆర్డీవోగా నియమితులైన మధులత అత్యంత పట్టుదలగా, చురుగ్గా, అంకితభావంతో తమ విధులను నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తుంటారు. గత డిసెంబర్‌లో వరదలు సంభవించగా నీటమునిగిన అనేక గ్రామాల్లో ఆమె స్వయంగా పర్యటించి పసిబిడ్డలను ఆమె చంకకెత్తుకొని సురక్షిత ప్రదేశానికి చేర్చారు. తడుస్తున్న బిడ్డలకు గొడుగుపట్టి కాపాడారు. కాలనీల్లో ప్రవేశించిన నీటిని ఆ వర్షంలోనే తొలగింపజేశారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చి అన్నిచోట్లా ఆమెనేరుగా పరిశీలించి అందరికీ ఆహారం, త్రాగునీరు సమృద్ధిగా లభించేలా చర్యలు తీసుకొని అత్యంత మానవత్వం కలిగిన అధికారిణిగా అందరిచేత షభాష్ అన్పించుకున్నారు. ఆమె సేవలను, పరిపాలనావిధానాలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఉత్తమ ఆర్డీవో ఎంపికచేసి ఉత్తమ జిల్లా స్థాయి అవార్డు అందించారు.



## వసతిగృహ సంక్షేమాధికారికి ఉత్తమ అవార్డు


మంత్రి నుండి అవార్డు స్వీకరిస్తున్న కె.నిరంజన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రభుత్వ వసతిగృహ సంక్షేమాధికారి కె.నిరంజన్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి అవార్డును పొందారు. ఆయన విద్యార్థులకు అందిస్తున్న ఉత్తమ సేవలు, విధుల నిర్వహణ పట్లగల అంకితభావంలను గుర్తించిన జిల్లా అధికారులు గుర్తించి ఉత్తమ హాస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా నిరంజన్ ఉత్తమ ప్రశాంశాపత్రం, అవార్డు అందుకున్నారు. ఆయన ఉత్తమ హెచ్‌డబ్ల్యువోగా ఎంపికకావడం పట్ల సాటి వసతిగృహ సంక్షేమాధికారులు, సిబ్బంది, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

## స్కూలు ముంగిట ఆందోళనకరంగా సైడుకాలువ


శ్రీచైతన్య స్కూలు ముంగిట సైడుకాలువ లోతుగా ఉండడం, బురదపేరుకుపోవడం దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం సమీపంలోని శ్రీచైతన్య స్కూలు ముంగిట రోడ్డుఅంచున సరైన సైడు కాలువలేకపోగా సిమెంటు రోడ్డు కావడంతో ప్రక్కన లోతైన అంచు కాలువగా నీరు వెళుతుండగా ఆందోళనకరంగా కన్పిస్తోంది. రోడ్డుకు అంచుగోడ లేనందున లోతుగా కాలువ ఉండడంతో విద్యార్థులు ప్రమాదవశాత్తు జారిపడే అవకాశం ఉంది. అదీగాక ఈకాలువలో నీరు సక్రమంగా సాఫీగా వెళ్ళే పరిస్థితి లేనందున నిల్వ ఉంటూ బురదగా దుర్గంధభరితంగా ఉంటోంది. నిత్యం విద్యార్థులు, ఆమార్గాన వెళ్ళే జనాలు ఇబ్బందిపడే పరిస్థితి కన్పిస్తోంది. ఈకాలువ విషయం, అక్కడ పాఠశాల ఎదుట ఆందోళనకర పరిస్థితి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళిపా పట్టించుకోలేదు. పాలకులు తరచూ చూస్తూనే ఉన్నా ఏమాత్రం స్పందించడం లేదు. మరి ఇప్పటికైనా అక్కడి పరిస్థితి గమనించి కాలువ నిర్మించడం, అంచున రక్షణగోడలు నిర్మించడం తదితర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డిసిల్టేషన్ పాయింట్ల ఏర్పాటుకు చర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా త్వరగా డీసిల్టేషన్ పాయింట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇరిగేషన్, మైన్స్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న మూడు ఇసుక డిపోలలో నిలవలు తగ్గిపోతున్న దృష్ట్యా ప్రజలకు ఇసుక ఇబ్బందులు లేకుండా డీసిల్టేషన్ పాయింట్లను గుర్తించి అనుమతులు పొంది ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. డీసిల్టేషన్ పాయింట్లు ప్రారంభమైతే ఇసుక పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందన్నారు. వీలైనంత తక్కువ ధరకు ప్రజలకు ఇసుక అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

**రిజిస్టర్ పోయినది**

2024 జూలై 26వ తేదీన ఆత్మకూరు మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామ పంచాయతిలో గ్రామ సభ జరుగుతుండగా గ్రామసభ అటెండన్స్ రికార్డు కనపడకుండా పోయినది. ఈ రికార్డు ఎవరికైనా కన్పించినా, దొరికినా గ్రామ పంచాయతిలో ఇవ్వగలరు. లేదా 9440985756 నెంబర్‌కు ఫోన్ చేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

ఏ. పద్మజ, పంచాయతి కార్యదర్శి, నల్లపురెడ్డిపల్లి.

# నియోజకవర్గ ప్రజల ఋణాన్ని తీర్చుకునేందుకు అందరం కలసి పనిచేద్దాం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కలివెళపాలెం గ్రామంలో టీడీపీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆవిష్కరించారు. గత వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనకు ముగింపు పలికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నందుకు మనం సంతోషించాలని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నా చేత నందమూరి తారక రామారావు గారి విగ్రహాన్ని ఆవిష్కరింపచేసిన కలివెళపాలెం గ్రామ ప్రజలకు కృత్షతలు తెలియజేస్తున్నానని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విజయాన్ని నెల్లూరు రూరల్ ప్రజలు అందించారు. ఎక్కడా అహంకారానికి పోకుండా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల ఋణాన్ని తీర్చుకునేవిధంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నా రెడ్డి సురేందర్ రెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షులు వెడిచెర్ల వెంకటేశ్వర్లు యాదవ్, మండల ఉపాధ్యక్షులు రవీంద్ర రెడ్డి, మాదరాజుగూడూరు సర్పంచ్ వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు కిషోర్ రెడ్డి, కేశవులు, సనత్ రెడ్డి, పోతయ్య, బైనబోయిన సుధాకర్



యాదవ్, ఈశ్వరయ్య, కుంచనపల్లి శివ కుమార్, మహేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దినేష్ రెడ్డి, నాగలపాటి సురేందర్ రెడ్డి, శివయ్య, కామయ్య, వెంకయ్య, చెవూరు మస్తానయ్య, లేబూరు శంకరయ్య, రాజేష్, కిషోర్, బెల్లంకొండ కిష్టయ్య, ఉడతా రమణయ్య, మునిచంద్ర, లక్ష్మణ్, అలగల మల్లి, రవి, శీన్నయ్య, అత్తులూరు ఈశ్వరయ్య, శామయ్య, శేషయ్య, మధుబాబు, శ్రీనివాసులు, శ్రీకృష్ణ, భాస్కర్, శ్రీనయ్య మల్లీ, రామకృష్ణ, విజయ్, ప్రభాకర్, మోహన్, రాము, హాజరతయ్య, ఆది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలి

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి డిమాండ్



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కత్తా నగరంలో విధుల్లో ఉన్న మహిళా డాక్టర్‌పై అత్యాచారం హత్య ఘటన అత్యంత బాధాకరమైన ఘటన ఇలాంటి ఘటనలను కట్టడి చేయడంలో తీవ్ర వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక రాష్ట్రానికి మహిళా ముఖ్యమంత్రిగా ఉండి ఒక మహిళ డాక్టర్ అత్యంత దారుణంగా అత్యాచారం హత్యకు గురైతే నిందితులను గుర్తించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మాగాం అన్ని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా శుక్రవారం వైద్యులు బందుకు మద్దతు ప్రకటించారు. ఇలాంటి ఘటనలు సభ్య సమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మమతా బెనర్జీకి రాజకీయాల పట్ల విలువ ఉంటే ఆమె ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా చేయాలన్నారు. నిందితులని వేగంగా గుర్తించి ఎంతటి వారున్నా వారిని ఉరి తీయాలన్నారు.

# జనసేన బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన మావిళ్ళ ఆనంద్ రావు



## త్వరలో సంగం మండల జనసేనలో కీలక పదవి రానుందా?

**సంగం, మేజర్‌న్యూస్ :** సంగం మండలంలో జనసేన అంటే వినపడే పేరు మావిళ్ళ ఆనంద్ రావు. పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యొక్క స్ఫూర్తితో అజెండాతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో సంఘం మండలంలో పార్టీ అభివృద్ధికి పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారు. మండలంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ తరఫున అండగా నిలిచాడు అదేవిధంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఇటీవల కాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన మార్క్ రాజకీయం చూపించగలగడానికి ప్రముఖ పాత్ర పోషించడ వ్యక్తి జనసేన మండల్ నాయకులు ఆనంద్ రావు, పార్టీ ఏ కార్యక్రమానికి పిలిపించిన నియోజకవర్గంలో సంఘం మండలానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెస్తూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సంఘం మండలంలో బలపరచడానికి పార్టీ ఆవిర్భావం నుంచి కృషి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే మావిళ్ళ ఆనందరావుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వస్తుందని జోరుగా ప్రచారం సాగుతుంది అంతేకాకుండా మండలాల్లో కూటమి నాయకుల్లో కూడా జనసేన పార్టీ నుంచి మావిళ్ళ ఆనంద్ రావుకు ఒక సముచిత స్థానం కల్పిస్తారు. అంటూ జోరుగా ప్రచారం అందుకుంటుంది. ఏది ఏమైనా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీల కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఇస్తే పార్టీ గెలుపు కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తూ కష్టపడిన వారికి పార్టీలో గౌరవం ఉంటుందని మండల ప్రజలు భావిస్తున్నారు.

# నెల్లూరు రూరల్ సీఐగా వేణు బాధ్యతలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** శనివారం నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు జి వేణు సీఐగా నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ జి.వేణు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలను పాటించాలన్నారు. వినాయక చవితి పండుగ నేపథ్యంలో ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు. సీఐ కు పలువురు అభినందనలు తెలిపారు.

# అన్నా క్యాంటీన్‌కి పోటెత్తిన పేద ప్రజానీకం



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో అన్న క్యాంటీన్ శుక్రవారం ప్రారంభించారు. స్వర్గీయ ఎన్టీ రామారావు స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. కావలి పట్టణంలో ఎన్టీఆర్ బొమ్మ దగ్గర ప్రారంభించిన ఈ అన్న క్యాంటీన్‌కు కావలి పట్టణంలో పేద ప్రజలు చిన్న పెద్ద ఆడ మగ తేడా లేకుండా ప్రతి పేదవాడు ఈ క్యాంటీన్‌కి వచ్చి భోజనం చేయడం వారు సంతోషంతో ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టడం ఈ ప్రభుత్వం పేద ప్రజలకు ఆకలి తీర్చేందుకు ఉందని అన్న క్యాం టీన్‌కు వచ్చిన ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు. పేదలకు కడుపునిండా ఐదు రూపాయలకే భోజనం పెట్టడం తెలుగుదేశం పార్టీ యొక్క లక్ష్యమై ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.

# విశ్వవిద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నందు జనతా ఫౌండేషన్, ఎన్ఎస్ఎస్ యూనిట్-4 సంయుక్తంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు పాల్గొని విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం నందు కొన్ని మొక్కలను వారు స్వయంగా నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి విజయభాస్కర రావు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ హితమును దృష్టిలో పెట్టుకొని ఇక్కడ చదువుకునే విద్యార్థులకు, అధ్యాపకులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పే ప్రయత్నంలో భాగంగా జనతా ఫౌండేషన్ సభ్యులు విక్రమ సింహపురి యూనివర్సిటీని ఎంచుకొని 200 మొక్కలు ఇక్కడ నాటడానికి ముందుకు విచ్చేసిన సభ్యులందరినీ వారు అభినందించారు. అలాగే సమాజంలో ఇలా బాధ్యతయుతంగా పనిచేసేటువంటి సంస్థల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలను యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందాన్ని, వాలంటీర్సును అభినందించారు. ఈ సందర్భంగా జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు, న్యాయవాది అయిన దాసరి ప్రసాద్, వారి ఫౌండేషన్ సభ్యులు ఉపకులపతి విజయభాస్కరరావు



గౌరవపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ విజయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్సు పాల్గొన్నారు.

# కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచార ఘటనకు నిరసనగా ర్యాలీ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు శనివారం వైద్యులు, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జి ధరించి ప్లేకార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోల్కత్తాలో మహిళ జూనియర్ వైద్యురాలు మౌమిత దేహనత్ సంఘటన అమా



నుషమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య ఉద్యోగస్తులకు భద్రత కరువైందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చనిపోయిన ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు ఆమెపై దారుణానికి ఒడిగట్టిన వారిని ఎట్టి పరిస్థితులలో వదిలిపెట్టకూడదని కఠినంగా శిక్షించాలని తెలిపారు.

# విశిష్ట సేవా పురస్కారం పై అభినందనలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం రేవూరులోని బాలుర వస్తే గృహ వార్డెన్ కె.నిరంజన్ విశిష్ట సేవ పురస్కారాన్ని మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. వసతి గృహ నిర్వహణ, మెరుగైన భోజన ఏర్పాట్లు, విద్యార్థుల ప్రగతి పై ప్రత్యేక దృష్టి తదితర అంశాలపై నిరంజన్‌కు పురస్కారం లభించింది. నేపథ్యంలో మండలంలోని అన్ని వసతి గృహాల వార్డెన్లు, గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# స్వర్ణ భారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవంలో ఎంపీ వేమిరెడ్డి

- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కి ఆహ్వానం పలికిన ఎంపీ
- పాల్గొన్న మంత్రులు నారాయణ, ఆనం తదితరులు





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** గ్రామీణ సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవం అట్టహాసంగా సాగింది. అతిరథ మహారథులు పాల్గొన్న ఈ వార్షికోత్సవం ఉత్సాహంగా సాగింది. భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దంపతులు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరైన ఈ వేడుకలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నెల్లూరులోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం గవర్నర్‌తో కలిసి పోలీసు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక హెలికాప్టర్‌లో పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ దంపతులకు ఎంపీ వేమిరెడ్డి ఆహ్వానం పలికారు. పరేడ్ గ్రౌండ్ నుంచి రోడ్డు మార్గంలో వెంకటాచలం చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వర్ణభారత్ ట్రస్ట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నిర్వహించిన స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

# జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉపరాష్ట్రపతికి సాదర వీడ్కోలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యేందుకు విచ్చేసిన గౌరవ భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ దంపతులకు నెల్లూరు పోలీస్ కవాతు మైదానంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు సాదరంగా వీడ్కోలు పలికారు. శనివారం సరిగ్గా ఉదయం 10:36 లకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నెల్లూరు పోలీస్ కవాతు మైదానంనకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి దంపతులు వెంకటాచలం మండలంలోని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సరిగ్గా మధ్యాహ్నం 1:35కు పోలీస్ కవాతు మైదానం నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయంకు వెళ్లారు. కాగా ఉపరాష్ట్రపతి రాష్ట్ర పర్యటనకు ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉప రాష్ట్రపతితో కలసి వెళ్లారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు



నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆర్డీవోలు శీనా నాయక్, మలోల తదితరుల ఉన్నారు.





# ఆర్యవైశ్య సంఘు ప్రమాణస్వీకారాన్ని జయప్రదం చేయండి : తటవర్తి రమేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం లో 2024 నూతనంగా ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు తట్టవర్తి రమేష్ కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. నేడు కావలి పట్టణంలో ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వాణిజ్య విభాగం వారు బృందావనం కళ్యాణ మండపంలో ఉదయం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేష్, టీజీ భరత్, అలాగే ఆర్యవైశ్య నాయకులు కావలి నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా కావ్య కృష్ణారెడ్డి పాల్గొంటున్నారు. కాబట్టి ఆర్యవైశ్యులు అందరూ తప్పక ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కావలి పట్టణ ఆర్యవైశ్యలను, నాయకులు తటవర్తి రమేష్ కోరారు.

# 19న శంకరమఠంలో చండీ హోమం

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మూలపేటలోని శంకరమఠంలో 19వ తేదీ సోమవారం చండీ హోమాన్ని నిర్వహిస్తున్నారని నిర్వాహకులు నందకిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హోమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# స్వర్ణభారత్ ట్రస్ట్ 23 వసంతాల ప్రస్థానంలో.. మంత్రి నారాయణ



- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులకి ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికిన మంత్రి
- పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి, కలెక్టర్, ఎస్పీ, జేసీ, కమిషనర్ తదితరులు

**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో 23 వసంతాల ప్రస్థానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిధులుగా భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దంపతులు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇదే వేడుకలో వారితోపాటు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా నెల్లూరుకి విచ్చేసిన ఉపరాష్ట్రపతి దంపతులకి పోలీసు పెరేడ్ మైదానంలోని హెలిప్యాడ్ వద్ద మంత్రి నారాయణ ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి వారితోపాటు స్వర్ణభారత్ ట్రస్ట్ జరిగిన 23వ వసంతాల




ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యటన ముగించుకొని తిరిగి వెళుతున్న ఉపరాష్ట్ర పతి దంపతులకి మంత్రి నారాయణ ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో నారాయణతోపాటు రాష్ట్ర దేవదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తిక్, కమిషనర్ సూర్యతేజ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ఉన్నారు.